06ATP27_06ATP27.qxd 19-01-2023 PM 10:20 Page 1



# ఒక్కఛాన్స్ అన్నారు.. రాష్ట్రాని దివాలా తీయించారు

## - రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



ఇదేం ఖర్మ కార్యక్రమంలోరాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు



ఇదేం ఖర్మను ఉద్దేశించి మాట్లాడుతున్న దృశ్యం

**అగళి, జనవరి 19 ప్రభాతవార్త** : ఒక్క ఛాన్స్ అని ముఖ్యమంత్రి జగన్, వైఎస్ఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాలా తీసేలా చేసిందని, విధ్వంసకర, హింస రాష్ట్రంగా మార్చారని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పే స్వామి అన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా గాయత్రికాలనీ, తాండా, దేవరపల్లి, ఉల్లెకెర తదితర గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆంజినేయస్వామి, తులశాంభ, కాలికాంభ, ఏళు మందెమ్మ, మారెమ్మ, రంగనాథస్వామి, వెంకటేశ్వర స్వామి దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ఇదేం ఖర్మ కార్యక్రమం గురించి ఇళ్లలోని మహిళలకు, రైతులకు వివరించారు. వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి విధ్వంసకర పాలన చేస్తున్నారని, ప్రజా సమస్యలపై గొంతెత్తడానికి వీలు లేకుండా కేసులతో హింసిస్తున్నారని తెలిపారు. ఇప్పటికి ఏడు సార్లు కరెంటు చార్జీలు పెంచారని, మోటార్లకు మీటర్లు బిగించి రైతు నడ్డి విరచాలని నిర్ణయించినట్లు తెలిపారు. అగళి మండలంలో నాలుగు చోట్ల కల్వర్టు ధ్వంసమైన పట్టించుకునే వారే లేరన్నారు. తెలుగు దేశం ప్రభుత్వం హయాంలో రైతులకు లో ఓల్టేజ్ సమస్య తీర్చడానికి హెచ్‌విడిఎస్ పథకానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు 110 కోట్లు మంజూరు చేశారని 12వేల ట్రాన్స్‌ఫార్మర్లను నియోజకవర్గంలో లంచం లేకుండా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు ప్రతిపనికీ డబ్బేనని, లంచం లేకుండా పని జరగడం లేదన్నారు. అగళి, రొళ్ల, మడకశిర, హిందూపురం లేపాక్షి మీదుగా హైవే రోడ్డును తెచ్చి అభివృద్ధి చేశామని, నియోజకవర్గంలో రొళ్ల, గుడిబండ, గుండుమలలో రెసిడెన్షియల్ పాఠశాలలను తమ హయాంలో తెచ్చి విద్యాభివృద్ధి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాసులు, సర్పంచు నరసింహమూర్తి, ఎస్టి సెల్ మండల అధ్యక్షులు కృష్ణనాయక్, రాజన్న, మంజునాథ్, రఘు, అంజయ్య, మాజీ కన్వీనర్ ముకుందప్ప, శౌకతలి, భూతరాజు, చంద్ర, చలపతి, రఘు తదితరులు పాల్గొన్నారు.

# మృతులకు నివాళులు అర్పించిన తోపుదుర్తి చందు

**రామగిరి, జనవరి 19 ప్రభాతవార్త** : మండలంలోని కుంటిమద్ది గ్రామానికి చెందిన స్టోర్ డీలర్ చిన్న పెద్దన్న, ఎంసిపల్లి గ్రామానికి చెందిన ఫణి అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న వైఎస్‌సిపి సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి (చందు) గురువారం ఆయా గ్రామాలకు వెళ్లి భౌతిక కాయాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇరు కుటుంబాలకు వైఎస్ఆర్‌సిపి, తోపుదుర్తి కుటుంం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



భౌతిక కాయానికి నివాళులు అర్పిస్తున్న తోపుదుర్తి చందు

**బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం** : మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే తోపుదుర్తి కుటుంబం ఆర్థిక సాయం ప్రకటించింది. కుంటిమద్ది స్టోర్ డీలర్ చిన్న పెద్దన్న కుటుంబానికి లక్ష రూపాయలు, ఎంసి పల్లి ఫణి కుటుంబానికి లక్షన్నర రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. అలాగే తిమ్మాపురం గ్రామానికి చెందిన హరిజననాగరాజు ఇటీవల మృతి చెందాడు. ఆయనకుటుంబానికి లక్షరూపాయలు సమాయంచేయనున్నట్లు ప్రకటించారు.

# వైరల్‌గా మారిన 12 ఏళ్ల బాలిక పెళ్లి వీడియోపై ఐసీడీఎస్ అధికారుల విచారణ

## -నేడు బాలికను చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చనున్న అధికారులు

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : మండల పరిధిలోని ఒక గ్రామంలో 8వ తరగతి చదువుతున్న 12 ఏళ్ల బాలిక పెళ్లి వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో గురువారం ఐసీడీఎస్ అధికారులు విచారణ చేపట్టారు. సదరు బాలిక గ్రామానికి వెళ్లిన ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తిరుపాల్‌బాయి, మహిళా పోలీసులు పద్మావతి, లక్ష్మీదేవి సదరు బాలిక ఇంటికి వెళ్లి విచారణ జరిపి బాల్య వివాహం నేరమని మైనార్టీ తీరేంతవరకు చదువుకోవాలని కౌన్సెలింగ్ ఇచ్చారు. బాలికను వివాహం చేసుకున్న యువకుడు 25 సంవత్సరాల వయసుగల అదే గ్రామానికి చెందిన యువకుడిగా అధికారులు తెలిపారు. ఈ విషయమై సీడీపీఓ డా॥బి.ఎన్.శ్రీదేవి 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ ఘటనపై చైల్డ్‌లైన్‌కు సమాచారం అందించామన్నారు. శుక్రవారం బాలికను జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరుపర్చి అనంతరం ఆ బాలిక ఇష్టం మేరకు కేజీబీవీలో చేర్పించడం జరుగుతుందని వివరించారు. సదరు బాలిక తండ్రి చనిపోయాడని తల్లి, మరో ముగ్గురు సోదరిణులు ఉన్నారని సీడీపీఓ తెలిపారు.

# అంధకారంలో ఉరవకొండ పట్టణం..!

## - వీధి దీపాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసిన విద్యుత్‌శాఖ
## - 2.8 కోట్ల రూపాయలు బకాయి ఉందన్న విద్యుత్ ఏఈ



అంధకారంలో కనిపిస్తున్న క్లాక్ టవర్ ప్రాంతం

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : పట్టణంలో గత రెండు రోజులుగా అంధకారం అలుముకుంది. వీధి దీపాల విద్యుత్ బిల్లులు చెల్లించలేదన్న కారణంగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేయడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో సాయంత్రం 6 గంటలు దాటితే చాలు పట్టణంలో చీకట్లు కమ్ముకొంటుండగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఈ విషయమై విద్యుత్‌శాఖ ఏఈ గురుమూర్తిను 'ప్రభాతవార్త' వివరణ కోరగా వీధి దీపాలకు విద్యుత్ సరఫరాకు సంబంధించి మేజర్ గ్రామ పంచాయతీ నుండి 2.8 కోట్ల రూపాయలు బకాయి ఉందన్నారు. దీంతోనే విద్యుత్‌శాఖ ఎస్ఈ ఆదేశాల మేరకు వీధి దీపాలకు విద్యుత్ సరఫరాను నిలిపివేశామన్నారు. 3 సంవత్సరాల క్రితం వీధి దీపాల విద్యుత్ బకాయి 5 కోట్ల రూపాయల వరకు ఉండగా 2.2 కోట్ల రూపాయలను పంచాయతీ చెల్లించిందన్నారు. బకాయిపడ్డ విద్యుత్ బిల్లుల్లో కనీసం సగమైనా చెల్లిస్తే సరఫరాను పునరుద్ధరిస్తామని ఏఈ వివరించారు.

# మార్కెట్‌యార్డులో కంది కొనుగోలు కేంద్రం ఏర్పాటు

**గుత్తి, జనవరి 19 ప్రభాతవార్త**

గుత్తి మండల వ్యాప్తంగా రైతులు సాగుచేసిన కందిపంట కొనుగోలుకు ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహమ్మద్ తెలిపారు. క్వింటాలుకు గిట్టుబాటు ధర 6600 రూపాయలు ప్రభుత్వం నిర్ధారించిందన్నారు. కంది సాగుచేసిన రైతులు తమ పట్టాదారుపాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు పాసుపుస్తకంతో ఆర్‌బికె కేంద్రాల్లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# రెడ్డి కులస్తులు ఐకమత్యంగా మెలగాలి

## - నిరుపేద రెడ్డి కుటుంబాలకు చేయూతనిద్దాం
## - గోరంట్లలో ప్రజాకవి యోగివేమన జయంతి ఉత్సవాలు, బైకుర్యాలీ



యోగివేమన చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం



యోగివేమన జయంతిలో పాల్గొన్న రెడ్లు

**గోరంట్ల, జనవరి 19 ప్రభాతవార్త** : యోగివేమన (వేమారెడ్డి) జయంతి ఉత్సవాల్లో భాగంగా రెడ్డి కులస్తులు జాతి అభివృద్ధి కోసం ఐక్యతతో మెలగాలని వర్గ విభేదాలను పక్కన పెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకునేందుకు కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. గోరంట్ల పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్లో గురువారం ప్రజాకవి యోగివేమన జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి కులస్తులు యోగివేమన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన చేసిన సేవలు, ఆయన రచించిన రచనలు, కవిత్వాలపై వివరిస్తూ రెడ్డి కులస్తులు ప్రధానంగా రెడ్డి జాతిలో పేదలంటే ఆర్థిక సహాయం అందించడం పేద విద్యార్థులకు చేయూతనివ్వడం వివాహ కార్యక్రమాలు చేపట్టడం భూములు కబ్జాకు గురైతే ప్రతి ఒక్కరు అండగా నిలబడడం లాంటి సహాయ సహకారాలు అందించినప్పుడే రెడ్డి కుటుంబాలు అన్ని విధాలా అభివృద్ధి చెందడానికి అవకాశం వుంటుందన్నారు. ప్రతి ఒక్కరు జాతి మేలు కోసం కృషి చేయాలని యోగివేమన జయంతి ఉత్సవాలను ప్రభుత్వం అధికారికంగా చేపట్టడానికి ముందుకు రావడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వరకు భారీగా బైకు ర్యాలీ నిర్వహించి గోరంట్లలో యోగివేమన విగ్రహావిష్కరణ కోసం స్థలం చూపాలని తహశీల్దార్ కార్యాలయానికి చేరుకని రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్దఎత్తున రెడ్డి కులస్తులు పాల్గొనా న్నరు.

# ద్విచక్రవాహనం నుండి కిందపడి వ్యక్తికి తీవ్రగాయాలు



గాయపడిన వ్యక్తి

**గోరంట్ల, జనవరి 19 ప్రభాతవార్త** : ద్విచక్రవాహనం అదుపుతప్పి కిందపడడంతో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. ముద్దనూరు నుండి కూలి పనుల కోసం కృష్ణ అనే వ్యక్తితో పాటు అతని మేనల్లుడు సురేష్‌లు బెంగుళూరుకు ద్విచక్రవాహనంలో వెళుతుండగా గోరంట్ల మండలంలోని బూడిదగడ్డపల్లి వద్దకు రాగానే అదుపుతప్పి గుంతలో పడడంతో కృష్ణ తలకు, ముఖానికి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో గోరంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

# భూముల రీ సర్వే వేగవంతం చేయాలి



ఆర్డీఓ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జనవరి 19 ప్రభాతవార్త** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని గుంతకల్లు ఆర్డీఓ రవీంద్ర సూచించారు. గురువారం ఆయన తురకపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ రీ సర్వే ద్వారా రైతులకు శాశ్వత హక్కులు లభిస్తాయన్నారు. తదుపరి క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహబూబ్‌బాష, సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తి డీజిల్‌షెడ్‌లో మెగా వైద్యశిబిరం



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

**గుత్తి, జనవరి 19 ప్రభాతవార్త** : గుత్తి రైల్వేస్టేషన్‌లోని డీజిల్‌షెడ్‌లో గురువారం మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సీనియర్ డిఎంఇ రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్, డిఎల్‌పి, చర్మవ్యాధులు, కంటిపరీక్షలు, తదితర విభాగాల్లో వైద్యులు కార్మికులు, వారి కుటుంబసభ్యులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. శిబిరానికి అనూహ్య స్పందన కానవచ్చింది. వైద్యుల బృందం ప్రభావతి, గజలక్ష్మి, మురళీమోహన్, శశికాంత్‌రెడ్డి, వికె శేఖర్, విజయలక్ష్మిలు ఆయా విభాగాల్లో కార్మికులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులను మజ్దూర్ యూనియన్ నాయకులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంజునాథ్, ప్రభుదాస్, రాజేంద్రప్రసాద్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి

## - జాతీయ రహదారి భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



జాతీయ రహదారి భద్రత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

**విడపనకల్లు, జనవరి 19 ప్రభాతవార్త** : రహదారి భద్రత నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరికి రహదారి భద్రతపై కనీస అవగాహన అవసరమని గుంతకల్లు ఆర్టీఓ రాజబాబు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జాతీయ రహదారి భద్రత వారోత్సవాల సందర్భంగా కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్టీఓ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత వారోత్సవాలను 2023 జనవరి 18 నుండి 24వతేదీ వరకు ఏడు రోజుల పాటు ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వారోత్సవాల్లో రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రత నిబంధనలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పలు కార్య క్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలల్లో అవగాహన సదస్సులు, ప్రభుత్వ, ప్రైవేటు వాహనాల డ్రైవర్లకు రహదారుల్లో తరుచుగా సంభవించే ప్రమాదాల నివారణపై సాంకేతిక పరిజ్ఞానంతో అధికారులు అవగాహన కల్పిస్తారన్నారు. విడపనకల్లు మండల కేంద్రంలో ఉరవకొండ రూరల్ సిఐ బి.శేఖర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలు పడిపే వారు హెల్మెట్, కారు డ్రైవర్లు సేఫ్టీ బెల్ట్ వాడాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదన్నారు. రోడ్డ నిబంధనలు పాటించాలనా న్నరు. రోడ్డు నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో డ్రైవింగ్ స్కూల్ యజమానులు, పోలీసు సిబ్బంది, వాహనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# జనన్న కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి చర్యలు

## - రోడ్డు నిర్మాణానికి భూమిపూజలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : జగనన్న కాలనీల్లో రోడ్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటోందని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని శివరామిరెడ్డి కాలనీ నుంచి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల మీదుగా వైఎస్సార్ జగనన్న కాలనీ లే అవుట్ వరకు 29 లక్షల రూపాయల ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ నిధులు డబ్ల్యూబీయంతో ఏర్పాటు చేయనున్న రోడ్డు నిర్మాణానికి ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకొంటోందని ఇంటిస్థలం, పట్టాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను వేవగంతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలితమ జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, ఎంపీటీసీ, వార్డు సభ్యులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే వైఎస్ జగన్ ప్రభుత్వ ధ్యేయం

## -గడేకల్లులో గడపగడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

**విడవనకల్లు, జనవరి 19 ప్రభాతవార్త** : ప్రజా సంక్షేమమే వైఎస్ జగన్ ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని పార్టీలకు అతీతంగా అర్హులందరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఉరవకొండ నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండలంలోని గడేకల్లులో రెండవ సచివాలయం పరిధిలో రెండవ రోజు గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, వైసిపి నాయకులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్లి సిఎం వైస్ జగన్ అందిస్తున్న పథకాలను, ఇప్పటి వరకు ప్రతి ఇంటికి అందిన లబ్దిని వివరించారు. ఇంకా ఏమైనా సమస్యలు వున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం లబ్దిదారులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉరివేసుకొని వివాహిత ఆత్మహత్య



మృతిచెందిన బి.నందిని దృశ్యం

**కొత్తచెరువు, జనవరి 19, ప్రభాతవార్త** : మండల కేంద్రంలోని బసవన్న కట్ట వీధిలో నివానముంటున్న రాజారెడ్డి భార్య బి.నందిని (19) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పావగడ తాలూకఅప్పాచి పల్లి గ్రామానికి చెందిన చెన్నారెడ్డి కుమారుడు రాజారెడ్డి, ధర్మవరంకు చెందిన వడ్డె నాగరాజు, గంగమ్మల కుమార్తె నందినిలు ప్రేమ వివాహం చేసుకున్నారు. గత కొన్ని నెలలుగా మండల కేంద్రంలో వారు కాపురముంటుండగా, భర్త రాజారెడ్డి డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం ఇంటిలో ఇనుపకొక్కికి చీరతో ఉరి వేసుకొని అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు పోలీసులు తెలియజేశారు. ఈ విషయమై భర్త కొత్తచెరువులోని కొంత మంది బంధువులకుతెలియజేయగా, వారు ఆమె తల్లిదండ్రులకు సమాచారం అందించినట్లు తెలిపారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలియజేశారు. కాగా మృతురాలికి 8 నెలల కూతురు ఉండడం పలువురి హృదయాలను కలచి వేసింది.

# గ్రంథాలయంలో ఘనంగా యోగివేమన జయంతి



యోగివేమన జయంతి నిర్వహిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు, జనవరి 19, ప్రభాతవార్త** : కొత్తచెరువు ప్రజా గ్రంథాలయంలో ప్రజాకవి, సంఘసంస్కర్త యోగివేమన జయంతిని గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జయరాం మాట్లాడుతూ, వేమన కులమతాలకు అతీతంగా మానవ సమాజ నిర్మాణానికి కృషి చేశారని, ఏనాటికైనా మతాతీత సమాజం ఏర్పాటు కాక తప్పదని విశ్వసించిన మహాకవి వేమన నేటి తరానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్, వెంకటప్ప, శ్రీనివాసులు, మునీర్, రమేష్, రామాచారి, కిష్టప్ప, వెంకటరమణప్ప, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 21న లింగ నిర్ధారణ పరీక్షలపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**కొత్తచెరువు, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త**

ఆరోగ్య శాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదిన గర్భస్థ పిండలింగ నిర్ధారణ పరీక్షలపై ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ తయారీలో జిల్లాస్థాయి పోటీలు ఉదయం 10 గంటలకు కొత్తచెరువు జిఆల్ల పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ జిల్లా విద్యాశాఖ అధికారి యు.మీనాక్షి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.10వేలు, ద్వితలీయ బహుమతిగా రూ.5 వేలు, తృతీయ బహుమతిగా రూ.3 వేలు అందజేయనున్నట్లు తెలియజేశారు. ఈ వ్యాసరచన పోటీల్లో 8వ, 10వ తరగతుల విద్యార్థులు అర్హులన్నారు. ఎ2 సైజ్ చార్ట్ మరియు రంగులు విద్యార్థుఉల తెచ్చుకోవాలని, మరిన్ని వివరాలకు డిఎస్‌ఓ ఆనంద్ భాస్కర్ రెడ్డిని సంప్రదించాలని తెలియజేశారు.

# విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలపై వీడియోకాన్ఫరెన్స్

**గుత్తి, జనవరి 19 ప్రభాతవార్త** :

స్థానిక ట్రాన్స్‌కో ఎగ్జిక్యూటీవ్ కార్యాలయంలో గురువారం విద్యుత్ టారిఫ్ ప్రతిపాదనలపై వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమీషన్ అధికారులు వినియోగదారులతో ఆయా అంశాలపై మాట్లాడారు. ఈ కాన్ఫరెన్స్ మూడు రోజుల పాటు కొనసాగుతుందని ఇఇ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఎడిఇలు, ఎఇలు పాల్గొన్నారు.

# 28న పెన్నహోబిళంలో రథసప్తమి, శ్రీవారి కళ్యాణోత్సవం

## -పోస్టర్లు విడుదల చేసిన ఆలయ కార్యనిర్వహణ అధికారి



పోస్టర్లు విడుదల చేస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు, సిబ్బంది

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలోని శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్‌నామ సంవత్సరం పుష్యమాసం శుక్ల సప్తమి 28వ తేదీన శనివారం రథసప్తమి పర్వదిన వేడుకలు, శ్రీవారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. గురువారం పెన్నహోబిళ క్షేత్రంలో ఆయన ఆలయ అర్చకులు, సిబ్బందితో కలిసి రథసప్తమి, కళ్యాణోత్సవ పోస్టర్లను విడుదల చేశారు. శనివారం ఉదయం 5 నుండి 6 గంటల వరకు శ్రీస్వామివారు, శ్రీ లక్ష్మి అమ్మవార్లకు పంచామృతాభిషేకం, 7 గంటల నుండి 10 గంటల వరకు సహస్రనామార్చన, సూర్యప్రభ వాహనోత్సవం, గోవాహనోత్సవం, హనుమంత వాహనోత్సవం, గరుడ వాహనోత్సవాలు జరుగుతాయన్నారు. 11 గంటలకు శ్రీ లక్ష్మినరసింహస్వామి వార్ల కళ్యాణోత్సవం వైఖానస ఆగమ శాస్త్ర ప్రకారం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 5న మాఘమాసం 3వ ఆదివారం ఏటి గంగమ్మ తిరునాళ్ళు జరుపబడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పీయం కిసాన్ ఈకేవైసీ త్వరగా చేయించుకోండి

## -రైతులకు పిలుపునిచ్చిన ఏడీఏ పద్మజ, ఏఓ శశికళ

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : పీయం కిసాన్ ఈకేవైసీ చేయించుకోని రైతులు త్వరలో చేయించుకోవాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు పద్మజ, మండల వ్యవసాయాధికారి శశికళ సూచించారు. గురువారం వారు విలేఖరులతో మాట్లాడుతూ మండలంలో 2233 మంది రైతులు ఇంకా ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉందని వారి వివరాలు రైతు భరోసా కేంద్రాల్లో ఉంచడం జరిగిందన్నారు. రబీ పంటల ఈ-క్రాప్ నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు. డివిజన్‌లోని 4 మండలాల్లోవున్న రైతులందరూ వీలైనంత త్వరగా ఈకేవైసీ, ఈ-క్రాప్ బుకింగ్ పూర్తి చేసుకోవాలని ఏడీఏ సూచించారు.

**కందిపంట విక్రయానికి రైతు భరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేయించుకోండి:** ఖరీఫ్ పంట కాలంలో కంది సాగు చేసి ఈ-పంట నమోదు చేయించుకున్న రైతులు పంట విక్రయం కోసం రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏడీఏ పద్మజ, ఏఓ శశికళ కోరారు. కంది పంటకు కనీస మద్దతు ధర క్వింటాల్ 6,600 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతుల నుండి కంది పంటను మార్క్‌ఫెడ్ కొనగోలు చేస్తుందని వారు వివరించారు.

# షేక్షానుపల్లిలో మిరప పంట కోత ప్రయోగాలు

## -నివేదిక ఉన్నతాధికారులకు పంపుతామన్న ఏఓ జె.శశికళ



షేక్షానుపల్లిలో మిరప పంట కోత ప్రయోగం నిర్వహిస్తున్న దృశ్యం


**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో గురువారం మిరప పంట కోత ప్రయోగాలు జరిగాయి. మండల వ్యవసాయాధికారి జె.శశికళ ఆధ్వర్యంలో రిలయన్స్ ప్రతినిధులు, రైతుల సమక్షంలో కల్లూరు శ్రీరాములు అనే రైతుకు చెందిన పొలంలో 5 ఇన్టు 5 అడుగల విస్తీర్ణంలో పంటను కోసి దిగుబడి లెక్కించగా 11 కేజీల 850గ్రాములువచ్చింది. దిగుబడి వివరాలనివేదికను జిల్లా అధికారులకు అందిస్తామని ఏఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి భరత్, వీహెచ్‌ఏ చిక్కన్న, రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# యోగి వేమన భారతజాతికి ఆదర్శప్రాయుడు

## -జయంతి ఉత్సవాల్లో ప్రిన్సిపాల్ కె.అశ్రాఫ్ అలీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సి పాల్ కె.అశ్రాఫ్ అలీ



వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ సిబ్బంది

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : ప్రజాకవి, సంఘసంస్కర్త యోగి వేమన భారత జాతికి ఆదర్శ ప్రాయులని అందరికీ అర్థమయ్యే రీతిలో పద్యాలు చెప్పి ప్రజల్ని మెప్పించారని ప్రిన్సి పాల్ కె.అశ్రాఫ్ అలీ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గురువారం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో యోగి వేమన 372వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. యోగి వేమన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో ట్రిపుల్ ఇ.ఇ.ఇ శాఖాధిపతి వై.సురేష్‌బాబు, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె.వెంకటేష్ నాయక్, డా॥సులోచన, సాధారణశాఖ అధిపతి అలీహాప్ హుసేన్ తదితరులు మాట్లాడుతూ వేమన శతకాన్ని ప్రతి విద్యార్థి చదవాలని, వాటి సారాంశాన్ని నిత్య జీవితంలో అనుసరించాలని పేర్కొన్నారు. వేమన పద్యాలను అన్వయం చేసుకోవడం వల్ల వ్యక్తి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునన్నారు. ఏదైనా ఒక పనిని పదేపదే చేయడంవల్ల వాటిలో ప్రావీణ్యత సాధించుటకు తోడ్పడుతుందన్నారు. సమాజ శ్రేయస్సుకై ప్రతి సాంకేతిక విద్యార్థి పాటు పడాలని పిలుపునిచ్చారు. అంతర్జాలం ద్వారా విద్యార్థులకు వేమన పద్యాలను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు బి.చంద్రమోహన్, కె.ధనలక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 23న లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

## -కరపత్రాలు విడుదల చేసిన లయన్స్‌క్లబ్ ప్రతినిధులు



కరపత్రాలు విడుదల చేస్తున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు

**ఉరవకొండ, జనవరి 19 ప్రభాతవార్త** : ఈనెల 23వ తేదీన సోమవారం పట్టణంలో ఉరవకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతోందని క్లబ్ అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున, కార్యదర్శి బి.లక్ష్మినారాయణ, కోశాధికారి టెక్కె నజీర్‌సాబ్ తదితరులు తెలిపారు. స్థానిక లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో వారు క్లబ్ ఇతర ప్రతినిధులతో కలిసి మోగా వైద్య శిబిరం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్య శిబిరానికి క్లబ్ బాధ్యులు చందా కేశన్న, కొమ్మసాని బాలచంద్ర, సప్తగిరి మల్లికార్జున స్పాన్సర్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ వైద్య శిబిరంలో కార్డియాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థో, స్త్రీ సంబంధిత వైద్యులు పాల్గొని పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వైద్య శిబిరంలో జి.ఆర్.బి.యస్, బి.పి, ఇ.సి.జి, 2డి ఎకో పరీక్షలు ఉచితంగా చేయబడుతాయన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

